మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం - 29 - జూలై - 2025 : పేజీలు 8





## కేంద్ర మంత్రులతో సౌజన్య సమావేశం

○ అభివృద్ధి పట్ల కట్టుబాటు
○ రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్



మిగతా 2లో

## పిటీషన్లకు చట్టపరిధిలో సత్వరమే న్యాయం చేస్తాం

▪ విదేశీయుల ఫిర్యాదులపై కూడా ప్రత్యేక దృష్టి
▪ జిల్లా ఎస్పీ వి.రత్న ▪ " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక"కు 76 ,పిటీషన్లు



మిగతా 2లో

# అంతుచిక్కని గూగూడు గుట్టు




✦ రోజుకో మలుపు తిరుగుతున్న హుండీ మాయం వదంతులు
✦ స్వామికి చెల్లించిన ముడుపులు మాయం ప్రచారంతో భక్తుల ఉలికిపాటు
✦ పొంతన లేని అధికారుల ప్రకటనలు
✦ ఇన్చార్జ్ మంత్రి ఆదేశాలతో విషయం పక్కదారి ?

*భక్తులు అత్యంత పవిత్రంగా భావించే అనంతపురం జిల్లా నార్పల మండలం లోని గూగూడు కుల్లాయి స్వామి, ఆంజనేయస్వామి ఆలయాలపై జరుగుతున్న ప్రచారంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. ఆలయాల మొహరం సందర్భంగా భక్తులు స్వామివారికి ముడుపులు, కానుకలు వేసిన హుండీలో ఒక హుండీ మాయమైనట్లు వదంతులు రోజురోజుకు ఒక్కో మలుపు తిరుగుతున్నాయి. దీనిపైన అధికారులు కూడా ఎవరికి వారుగా పొంతన లేని ప్రకటనలు చేస్తుండడం అనుమానాలకు తావిస్తోంది. గూగూడు ఈవో శోభారాణికి అనంతపురం జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్ అండదండలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా అనంతపురం జిల్లాలో దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆలయాలన్నింటిపై అక్రమాల ఆరోపణలు ఉన్నట్లు 'మనం' గత శుక్రవారం ప్రత్యేక కథనంతో పాఠకులకు వివరించింది. కసాపురం ఆలయంలో పెద్ద ఎత్తున అక్రమాలు జజరుగుతున్నట్లు'మనం' పాలకులు పాలకులు అధికారుల దృష్టికి తెచ్చింది. స్పందించిన అనంతపురం అసిస్టెంట్ కమిషనర్ గురు ప్రసాద్ సోమవారం గూగూడు లో తిరిగి సిసి ఫుటేజీని పరిశీలించారు.*

**అనంతపురం జూలై 28 మనం న్యూస్ :** అనంతపురంజిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం గూగూడు హుండీ మాయం వదంతులు భక్తుల మనోభావాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తాజాగా సోమవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ అనంతపురం అసిస్టెంట్ కమిషనర్ గురుప్రసాద్ గూగూడు ఆలయంలో ఏర్పాటు చేసిన సి.సి ఫుటేజ్ లను పరిశీలించారు. 8,9 తేదీల సీసీకెమెరాలుఫుటేజీ బ్యాకప్ లేకపోయినట్లు ఆయన గమనించారు. హుండీలను లెక్కించిన అందరినీ విచారించి స్టేట్మెంట్ రికార్డు చేసి రెండు రోజుల్లో పూర్తి వివరాలు ప్రకట స్తామని అసిస్టెంట్ కమిషనర్ గురుప్రసాద్ తెలిపారు. అయితే సి.సి ఫుటేజీ పరిశీలిస్తున్న సమయంలో తీవ్రమైన విద్యుత్ అంతరాయం ఏర్పడడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అదే సమయంలో ఊరంతా కరెంటు ఉండగా ఆలయంలో మాత్రం కరెంట్ అంతరాయం ఏర్పడింది. అయితే

మిగతా 2లో



## గుడిబండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బలోపేతంనకు పాటుపడాలి

➲ రైతన్న సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి భేష్ ➲ ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎం ఎస్ రాజు



**గుడిబండ,జులై 28,మనంన్యూస్:** గుడిబండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బలోపేతనికి నూతన కమిటీ తమ వంతు బాధ్యతగా పాటుపడాలని ఎమ్మెల్యే,టీటీడీ పాలక మండళి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. మండల కేంద్రమైన గుడిబండలో ఏడిసీసీ బ్యాంకు ఎదురుగా ఉన్న ఆవరణంలో సోమవారం సింగల్ విండో సొసైటీ నూతన అధ్యక్షుడిగా మద్దన్నకుంటప్ప ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతో పాటు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, తదితరులు హాజరయ్యారు. మండల కేంద్రంలోకి విచ్చేసిన సందర్బంగా ఎమ్మెల్యేతో పాటు ముఖ్య అతిథులకుపార్టీశ్రేణులుగజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గుడిబండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కొత్తగా ఎంపికైన అధ్యక్షులు తమ వంతు బాధ్యతగా పాటు పడాలన్నారు. గత వైసీపీ పాలనలో సింగల్ విండో సొసైటీలు అభివృద్ధికి ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలు అందించలేక పోయిందన్నారు. దింతో సింగల్ విండో సొసైటీలు అంటేనే రైతులు మరచి పోయే దుస్థితికి తీసుకొచ్చిన వియం తెల్సిందే నన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి కష్టపడిన మండల కన్వీనర్ మద్దన్నకుంటప్ప సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సింగల్ విండో సొసైటీ అధ్యక్ష పదవి కట్టబెట్టింద న్నారు. పార్టీకోసం కష్టపడిన నాయకులకు

మిగతా 2లో



## అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలి



⮳ అధికారులు అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు
⮳ అధికారులు తప్పక వసతి గృహాలను సందర్శించాలి
⮳ జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

**పుట్టపర్తి ,జులై,28 మనంన్యూస్ :** తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను.. అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులనుజిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు హాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ డిఆర్వో పార్థసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ, డిఆర్డీఏ పిడి నరసయ్య, డిపివో సమత హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి ఎస్ చేతన్ మాట్లాడుతూ ఓవర్ హెడ్ ట్యాంకులను తనిఖీ చేసి..శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిరం తరం సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయి పర్య టనలు చేసి ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల్లో శుభ్రత లేకపోయినా, కలుషిత తాగునీరు సరఫరా అయినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు తప్పక వసతి గృహాలు సందర్శించి వసతి గృహాలలో నీటి వసతి, ఓవర్ హెడ్ ట్యాంక్ క్లీనింగ్, వాష్ రూమ్స్, పైప్ లైన్స్ , కిచెన్ తనిఖీ చేసి సక్రమంగా ఉండేలా చూడాలని అన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్క రించాలన్నారు .పెండింగ్‌బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..ముదిగుబ్బ మండలం, గుంజేపల్లి గ్రామానికి చెందిన వి. సునీత బాయి ప్రభుత్వం వారు ఇంటి స్థలం మంజూరు చేసి ఉన్నారని ,

మిగతా 2లో



# ఫిర్యాదుదారుల సమస్యలు వెంటనే పరిష్కరించండి



**పుట్టపర్తి జూలై 28 మనం న్యూస్ :** ఫిర్యాదులు అందిన వెంటనే పోలీసు అధికారులు తమ తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి రత్న తెలిపారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక, జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన పలువురు ఫిర్యాదుదారులు ఎస్పీ ముందు తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా కదిరి సమీపంలోని కుటాగళ్ళు గ్రామానికి చెందిన ఎం మల్లమ్మ తన భర్త శంకర్ తన తనపై తరచూ వేధింపులు గురి చేస్తూ దాడులు చేస్తున్నాడని ఉన్న ఇద్దరు బిడ్డలను అతని బారి నుండి రక్షించడానికి వేరేచోట కాపురం ఉన్నామని అక్కడికి సైతం తరచూ ఇంటికి వచ్చి ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేస్తుంటారని తరచూ మద్యం సేవించి మాపైదాడికి యత్నిస్తుంటాడని ఆమె ఎస్పీ ముందు కన్నీరు మున్నీర య్యారు. ఇదే విషయాన్ని పలుమార్లు పోలీసులకు సమాచారం ఇచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆవేదం వ్యక్తం చేశారు. పెనుగొండ మండలం నాగలూరు, గ్రామానికి చెందిన శిరీష తన అత్తమామలతో ప్రాణహాని ఉందని, ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తన



పేరు మీద నాగలూరులో ప్రభుత్వం పట్టా ఇచ్చిన జగనన్న కాలనీలో పక్కగృహం నిర్మాణం చేపడితే దానిని నా భర్త మామగారైన గోవిందప్ప అతని అనుచరులతో వచ్చి నిర్మాణంలో ఉన్న గోడలను ధ్వంసం చేయించాడని , అడ్డు వచ్చిన తనపై కూడా దాడికి యత్నించారని ఆమెఎస్పీముందు న్యాయం చేయాలని వేడుకొంది. సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా చట్ట పరిధిలోని సమస్యలన్నింటిని గుర్తించి పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతోపాటుమహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి పాల్గొన్నారు

# ఎరువుల షాపులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన వ్యవసాయ శాఖ ఏడి యల్లప్ప



**కుందుర్పి, జూలై 28,మనం న్యూస్ :** మండల కేంద్రంలోని ఎరువులు షాపులను సోమవారం వ్యవసాయ శాఖ ఏడి యల్లప్ప తమ సిబ్బంది తో కలసి తనిఖీలు నిర్వహించచారు. వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణం యజమాని అనుమతులు లేని గోడెన్‌లలో విత్తనాలు, ఎరువు విక్రయిస్తుండగా తనఖీలో భాగంగా ఆకస్మికంగా వ్యవసాయ శాఖ ఏడి యల్లప్ప రికాడ్స్ పరిశీలనలో అనుమతులు లేని అని తేలింది. షాప్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా గుమస్తా ఉన్నారు. అతని సమక్షంలోని వ్యవసాయ శాఖ అధికారి తమ సిబ్బందితో కలిసి షాపును సీజ్ చేశారు. ఈ అనుమతులు లేని గోడన్ లలో 2 లక్షల 96 వేలు రూపాయలు వరి విత్తనాలు, అలాగే 3 లక్షల96 వేలు రూపాయలు ఎరువు లను మూడు గోడన్లో వీటిని సీజ్ చేశారు. అలాగే గ్రోమోర్ దుకాణంలో కల్తీ ఫెస్టైడ్స్ విక్రాయిస్తున్నట్టు కొంత మంది రైతులు ఏడీ యల్లప్ప దృష్టికి తీసుకెళ్లడంతో మన గ్రోమోర్ దుకాణం లోను తనఖీలు నిర్వహించి, రికార్డులను పరిశీలన చేసి కొన్ని మందులను శాంపిల్స్ తీసి ల్యాబ్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో తనఖీ భాగంగా వ్యవసాయ శాఖ అధికారి యల్లప్ప మాట్లాడుతూ మండలంలో ఎరువుల దుకాణాలు నిర్వహిస్తున్న యజమానులకు తెలియజేయడం ఏమనగా ప్రతి దుకాణ నిర్వాహుడు కూడ కచ్చితంగా అన్ని విధాలుగా లైసెన్సు కలిగి ఉండాలి. దుకాణాల ఎరువులు విక్రాయించిన ప్రతి రైతులకు బిల్లుపేపర్స్ ఇవ్వాలి. రైతులు కూడ బిల్లు పేపర్స్ అడిగి ఇప్పించుకోవాలి అని రైతులకు తెలియశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఇంచార్జ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్స్ శ్రావణ్ కుమార్, మహేష్, ఆర్ బి కె అధికారులు పాల్గొన్నారు.




# ఘనంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి జన్మదిన వేడుకలు



**హిందూపురం టౌన్ జులై 28 మనంన్యూస్** : స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి పట్టణ తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళల అద్వర్యంలో ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం ఘనంగా జన్మదినం వవేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచు కోని ఆనందం వ్యక్త పరుచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగువారు మెచ్చిన కథానాయకుడు ప్రజానాయకుడు బాలయ్యకు సహధర్మాచారిణి,ఆయన అన్ని విజయాల్లో కీలక భాగస్వామ్యం పోషించి నందమూరి కుటుంబం ఉన్నతికి దోహదపడిన ఉత్తమ ఇల్లాలు వసుంధర దేవి యని కొనియాడారు. నందమూరి బాలకృష్ణ గెలుపుకు నియోజకవర్గంలో తిరిగి ప్రజలతో ముఖ్యంగా మహిళలతో చాలా మంచిగా మెలిగారని పలు ఆధ్యాత్మికసేవాకార్యక్రమాలువసుంధరదేవి చేపట్టి పుర ప్రజలకు ఆదపడుచుగా ఆదరణఅందుకున్నారనితెలిపారు. జన్మదినం సందర్భంగా ఆమెకు భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం ఆయుష్షు ప్రసాదించి ఉన్నత సాధారణంగా కుటుంబంగా వర్ధిల్లి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య,ఆంజినప్ప, పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ 13 వ వార్డు ఆర్. సునీతావెంకటేశ్ రెడ్డి, నాగేంద్రమ్మ, రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి వెంకటలక్ష్మి, గీత,రూరల్ కన్వీనర్ రాము, రామాంజనేయులు, షఫీ భాస్కర్, అమర్ నాథ్, మంగేష్, శివ శంకర్, దుర్గా నవీన్,4 వ వార్డు వెంకటరమణ, టింబర్ రాజు, టీడీపీ నాయకులు హనుమంతు, అంజి, యుగంధర్, అమీన్, భార్గవ్, శ్రీని వాసులు, రవీంద్ర, రవి, సిరివెల రవి, అన్వర్, గంగాధర్, సీనా, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో సంక్షేమ హాస్టల్లు : చంద్రశేఖర్ యాదవ్

- సంక్షేమ విద్యార్థులకు కనీస సౌకర్యాలు, మౌళిక వసతులు కరువు
- విద్యార్థులకు మంచినీటి సౌకర్యాన్ని మడత పెట్టేసిన కూటమి ప్రభుత్వం
- కూటమి ప్రభుత్వానికి సంక్షేమ విద్యార్థులు అంటే అలుసా?
- సర్కారు హాస్టల్లపై కపట ప్రేమని చూపుతున్న కూటమి ప్రభుత్వం



**అనంతపురం జులై 28,మనం న్యూస్:** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నార్పల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ సందర్శించారు. హాస్టల్ స్థితిగతుల గురించి విద్యార్థులతో మాట్లాడారు. సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగు నీటి సమస్య ఉందని, ట్రంకు పెట్టెలు,దుప్పట్లు, ప్లేట్స్, గ్లాసులు ఇవ్వలేదని స్కూల్లల్లో పుస్తకాలు కూడా సరిగా ఇవ్వలేదని తమ సమస్యల్ని తెలిపారు. మరుగుదొడ్ల సౌకర్యం సరిగా లేదని కోతుల బెడద ఎక్కువైందని విద్యార్థులు తెలిపారు. అనంతరం అయన మీడియాతో మాట్లాడుతూసంక్షేమ హాస్టల్లో పిల్లల మీద కూటమి ప్రభుత్వం కక్ష సాధిస్తుందన్నారు. హైకోర్టు హాస్టళ్ళ గురించి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించినా తీరు మార్చుకోలేదని విమర్శించారు. వెంటనే తమ వైఖరి మార్చుకోవాలని విద్యార్థుల పక్షాన కలెక్టర్ కి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కార దిశగా ఉద్యమం చేస్తామని తెలిపారు. బీసీ విభాగంజిల్లాఅధ్యక్షులుదేవేంద్రవిద్యార్థి నాయకులకిమద్దతుగాకార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలని,క్రమశిక్షణతో మెలగాలని పిల్లల మీద కూటమిప్రభుత్వంకక్షసాధింపు చర్య చేపడుతుందని దుయ్య బట్టారు. ప్రభుత్వం కపట ప్రేమను బహుజనపిల్లలమీదచూపిస్తున్నదని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి గుగిళ్లహరినాథ్‌రెడ్డి,మహేష్‌నాయక్, నియోజకవర్గ అధ్యక్షులురేవంత్‌రెడ్డి, బీసీ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు చిన్ని కృష్ణా తదితరులు పాల్గొన్నారు.



# నాటిన మొక్కలు సంరక్షించాలి



**రాప్తాడు, జూలై 28, మనంన్యూస్:** పాఠశాలలో నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో విజయలక్ష్మి,ఎంఈఓలు మల్లికార్జున, కుల్లాయప్ప, సర్పంచ్ సాకే తిరుపాలు తెలిపారు. సోమవారం రాప్తాడు ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి నీరు పోశారు. నాటిన మొక్కలు సంరక్షిస్తేనే పచ్చదనం పెరుగుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి ఆనంద్ కుమార్, ఉపాధ్యాయులు సంజీవమ్మ, నందిని, సరస్వతి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శిరీష పాల్గొన్నారు.

# రైతులు భూసార పరీక్షలు చేయించాలి



**రాప్తాడు, జూలై 28, మనంన్యూస్:** మండలంలోని రైతులు వ్యవసాయ పొలాలలో భూసార పరీక్షలు చేయించాలని ఆత్మ పిడి పద్మలత తెలిపారు. సోమవారం హంపాపురం రైతు సేవ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించి పంటలు సాగు చేయాలన్నారు. పంటల సాగులో పెట్టుబడులను తగ్గించి లాభ సాటి వ్యవసాయం చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య, ఏఈఓలు రంజిత, సుజిత, విహెచ్ఎ పావని , ఎంపీఈఓ రాధా, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# 159 అక్విడెక్ట్ వద్ద ప్రమాదకరంగా మారిన హెచ్ఎల్ సి కాలువ

## స్పందించిన అధికారులు - హర్షం వ్యక్తం చేసిన రైతులు



**కణేకల్ జూలై 28 మనం న్యూస్ :** మండల పరిధిలోని తుంబిగనూరు గ్రామ సమీపాన గల హెచ్ ఎల్ సి కాలువ 159 అక్విడెక్ట్ వద్ద పక్కటి గోడ కూలి ప్రమాదకరంగా మారింది. గమనించినచుట్టుప్రక్కలరైతులు సంబంధిత అధికారులకు సమాచారం చేరావేయగా. వెంటనేస్పందించిన అధికారులు ప్రమాధానికి గురైన స్థలాన్ని సందర్శించి కూలిన పక్కటి గోడ ను గుర్తించి నీరు వృధా కాకుండా కాలువకు మట్టి,మట్టి బ్యాగులను పేర్చి నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టారు.

# ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకోవాలి

**ఓడి చెరువు, జులై 28,మనంన్యూస్:** పంట సాగు చేసే ప్రతి రైతు తమ పొలం లో భూసార పరీక్ష చేయించుకోవాలని డిఆర్‌సి వ్యవసాయ అధికారి చైతన్య పేర్కొన్నారు. సోమవారం కొండకమర్ల రైతు సేవా కేంద్రం నందు రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైతన్య మాట్లాడారు ఖరీఫ్ సీజన్ లో సాగు చేయాల్సిన పంటల గురించి, వాటి యొక్క యాజమాన్య పద్ధతుల గురించి తెలియ చేశారు. భూసార పరీక్షలు చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు భూసార పరీక్షలు ఎలా చేయాలి అని రైతులకు తెలియ చేసారు. మొక్కజొన్న, వరి మరియు వేరుశనగ లో వచ్చే తెగుళ్లు వాటి యొక్క యాజమాన్య పద్ధతులు,ఈ పంటలలో వేసుకోవాల్సిన ఎరువులు మోతాదు గురించి డాట్ కో ఆర్డినేటర్ రామ సుబ్బయ్య రైతులకితెలియ జేశారు. వ్యవసాయ శాఖలో చేపడుతున్న పథకాలు గురించి మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ మహమ్మద్ తెలియజేశారు. ఖరీఫ్ సీజను నందు పంట వేసిన ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి అని తెలిపారుడిఆర్‌సి వ్యవసాయ అధికారి టి చైతన్య, డాట్‌కోఆర్డినేటర్‌రామ సుబ్బయ్య,వ్యవసాయసహాయకులు మండల వ్యవసాయ అధికారిఇలియాజ్ మహమ్మద్,విఎఎస్‌రాఘవేంద్ర,ఆంజనేయులు నాయక్ ,రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా సింగిల్ విండో అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం

**ముఖ్యఅతిథిగా హాజరైన యువనేత గుమ్మనూరు ఈశ్వర్**



**గుత్తి రూరల్ జులై 28 (మనంన్యూస్) :** గుత్తి మండల పరిధిలోని గొందిపల్లి గ్రామానికి చెందిన నంద్యాల శివశంకర్ యాదవ్ సింగిల్ విండో అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకరించిన వేళ, తొండపాడు బొలికొండ రంగనాథ స్వామి దేవస్థానంలో ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంతకల్లు శాసన సభ్యుడు గుమ్మనూరు జయరాం తనయుడు, గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ హాజరై, శివశంకర్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. తొండపాడు గ్రామంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఈశ్వర్ బొలికొండ రంగనాథ స్వామికు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఈ కార్యక్రమంలో గుత్తి మండలం,పట్టణంకూటమి నాయకులు, టీడీపీ కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు, అనుబంధ కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చౌడేశ్వరి అమ్మవారి నూతన రథం ఏర్పాటుకు రెండు లక్షలు విరాళం



**ఆమడగూరు జూలై 28 మనంన్యూస్ :** మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి రథం ( తేరు) ఏర్పాటు కోసం మండల పరిధిలోని చీపురేవులపల్లి పంచాయతీ గంగి రెడ్డి పల్లి గ్రామస్తులైన కీర్తిశేషులు దేగాని నారాయణరెడ్డి కుమారులు దేగాని మారపరెడ్డి, దే గాని శేఖర్ రెడ్డి , దే గాని జయరామిరెడ్డిలు సోమవారం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆలయ సభ్యులకు రెండు లక్షల 25 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి అమ్మవారి రథం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని రథం ఏర్పాటుకు మా వంతు సహాయ సహకారాలు అందించమన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి అమ్మవారి రథం (తేరు) ఏర్పాటు కోసం విరాళం అందించిన దేగాని నారాయణరెడ్డి కుటుంబ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

**నల్లచెరువు జులై 28 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఎంపీడీవో రఘునాథ గుప్తా సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయుల హాజరు పట్టికలతో పాటు వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని వంటగదలను, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. శుభ్రత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని తెలిపారు. వంటకు ఉపయోగించే నీరు నిల్వ ఉండే నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ రామకృష్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష శ్రీ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం పోరాడితే అరెస్టా ?

**అణచివేత చర్యలతో ఉద్యమాలు ఆపలేరు ▪ ఎస్సీ జనసంఘం జాతీయ అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప**



**అనంతపురం, జుల్కె 28 మనంన్యూస్ :** ప్రజల హక్కుల కోసం పోరాడటమే నేరమా.. అని ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసగానిపల్లి కుల్లాయప్ప పేర్కొన్నారు. సోమవారం ఉదయం పుట్టపర్తి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లే క్రమంలో ధర్మవరంలో పోలీసులు ముట్టడి చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. అనంతరం తెల్లవారుజామున 4 గంటలకు టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి సాయంత్రం తర్వాత ఆయనను విడుదల చేశారు. ఈ సందర్భంగా మీడియాతో కుల్లాయప్ప మాట్లా డుతూ.. ప్రజల సమస్యలపై ప్రశ్నించటమేనా తప్పా.. న్యాయం కోసం పోరాడుతున్న నాయకు లను అణచి వేయాలని చూస్తే ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే అన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్య అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమ పోరాటాన్నిఎలాంటిబెదిరింపులు,అరెస్టులు అడ్డుకోలేవని, పేదల కోసం, బలహీన వర్గాల కోసం పోరాటం కొనసాగుతుందన్నారు. ప్రభుత్వానికి ఎదురైన ప్రతి గొంతును అణిచేయాలన్న ధోరణిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అణచివేత చర్యలతోఉద్యమాలనుఆపలేరన్నారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సౌ మిత్యపై... శిక్షణ తరగతులు



**అమడగూరు జూలై 28 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం సౌ మిత్యపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామనాథ్ రెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో రాజశేఖర్ లు మాట్లాడుతూ ప్రభుత్వం భూ సర్వే తరహాలో ఇళ్లను కూడా సర్వే చేయాలని నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా మండలంలో 15 రెవెన్యూ గ్రామాలుగాను 10 రెవెన్యూ గ్రామాలలో రీ సర్వే చేపడుతున్నట్లు వారు తెలిపారు. వీటిపై ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించమన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది, పంచాయతి కార్యదర్సులు, వీఆర్వోలు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంటుపాల్గొన్నారు



# ఆమడగూరు ప్రొబేషనరీ ఎస్ఐగా ప్రదీప్ రాజు



**అమడగూరు జూలై 28 మనం న్యూస్ :** ఆమడగూరు మండల ప్రోబేషనరి ఎస్ఐగా ప్రదీప్ రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ ప్రదీప్ రాజు చిత్తూరు జిల్లా నుంచి ప్రొబేషనరీ ఎస్ఐగా ఆమడగూరు మండలానికి వచ్చినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రదీప్ రాజు మాట్లాడుతూ ప్రొబేషనరీ ఎస్ఐగా అమడగురు పోలీస్ స్టేషన్లో ఐదు నెలలపాటు ట్రైని పొందుతున్నట్లు ఎస్సై తెలిపారు . మండలంలో శాంతి భద్రతల తో పాటు , అసాంఘిక శక్తులపై నిఘా ఉంచుతామన్నారు. మండలంలోని ప్రజలు సమస్యలుంటే నేరుగా , నిర్భయంగా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయవచ్చున్నారు. అనంతరం స్థానిక పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ గౌడ, సుధాకర్, సిబ్బంది భాస్కర్, రత్నాకర్ లు నూతన ఎస్ఐ ప్రదీప్ రాజు ను మర్యాదపూర్వకంగా కలుసుకుని స్వాగతం పలికారు.

# అనధికారకంగా అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు

**ధర్మవరం సంఘటనపై జిల్లా ఎస్పీ సీరియస్ – దాడికి పాల్పడిన వడ్డీ వ్యాపారస్తులపై కేసులు నమోదు**

**పుట్టపర్తి జులై 28 మనంన్యూస్ :** సామాన్య ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని అనధికారకంగా వడ్డీ వ్యాపారాలను నడుపుతూ అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై పోలీస్ శాఖ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.రత్న హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణంలో ఆదివారం వడ్డీ వ్యాపారస్తులు, భారతి, రమణ అనే వ్యక్తి ఇంట్లో కి చొరబడి వారి కుటుంబంపై దాడి చేసిన సంఘటనను సీరియస్‌గా తీసుకోవడం జరిగింద న్నారు. దాడికి పాల్పడిన నిందితులపై వెంటనే ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అంతేగాక వారిపై రౌడీ సీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. పరారీలో ఉన్న నిందితుల కోసం డి.ఎస్.పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు చేసిగాలింపుచర్యలుచేపట్టామని త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని తెలిపారు. ధర్మవరం పట్టణంలో అనధికారకంగా వడ్డీ వ్యాపారాలు నడుపుతూ వడ్డీ వ్యాపారంముసుగులోప్రజలను దోపిడీ చేస్తున్నారని అటువంటి వారిపై కూడా ప్రత్యేకదృష్టిపెట్టడంజరుగుతుందన్నారు. అధికవడ్డీవ్యాపారస్తుల నుండి ఎవరైనా ఇబ్బందులుపడుతున్నబాధితులు ఉంటే ముందుకు రావాలని ఎస్పీ తెలిపారు.

# మంత్రి పర్యటనను విజయవంతం చేద్దాం

**ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**

**కళ్యాణదుర్గం జూలై 28 మనం న్యూస్ :** సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామంలో కళ్యాణదుర్గం ఇంచార్జ్ మంత్రిగా విచ్చేస్తున్న గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పర్యటనను విజయవంతం చేయడానికి అధికారులు, పార్టీ నాయకులు సమిష్టిగా పనిచేయాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి పట్టా మంజూరు చేయాలని, కనీసం ప్రతి మండలం నుంచి 2000 మంది లబ్ధిదారులకు అందించాలని లక్ష్యం పెట్టుకుని అందించాలనిఅధికారులకుసూచించారు గ్రామాల్లో ఒక్కో కుటుంబానికి 3 సెంట్ల చొప్పున, పట్టణంలో 2 సెంట్ల చొప్పున స్థలం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, గత వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను ఇష్టానుసారంగా ఆక్రమించుకుని ఒక్కో పట్టా ఇద్దరికీ, ముగ్గిరికి విక్రయించారని వాటిని పరిశీలించి అసలైన లబ్ధిదారులకు అందించేలా చూడాలన్నారు గృహ నిర్మాణాలకు సంబంధించి గత ప్రభుత్వంలో లబ్ధిదారుల పేర్లు మార్చి ప్రస్తుతం వారికి ఇంటి లబ్ది లేకుండా చేశారని వాటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా చూడాలని అన్నారు గ్రామాల్లో ఎక్కడైనా ప్రభుత్వ స్థలం లేకపోతే స్థలం కొనుగోలు చేయాలంటే ఆ గ్రామంలో ఎంత మంది



లబ్ధిదారులు ఉన్నారో ముందుగా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అందుకు అధికారులు గ్రామ స్థాయి నుంచి లబ్ధిదారుల వివరాలు సేకరించి ఆన్లైన్లో నమోదు చేయాలని సూచంచారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంనకు పూర్వవైభవంనకు కృషి

▪ రైతన్నల సంక్షేమం కూటమి ప్రభుత్వ ధ్యేయం ▪ ఎమ్మెల్యే టీటీడీ సభ్యులు ఎం ఎస్ రాజు



**అమరాపురం,జులై 28,మనంన్యూస్:** అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంనకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండళి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు. మండల కేంద్రమైన అమరాపురంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణంలో సోమవారం సింగల్ విండో సొసైటీ నూతన అధ్యక్షుడిగా ఎన్.గణేష్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేతో పాటు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వివిఎం పాండురంగప్ప తదితరులు హాజరయ్యారు.మండల కేంద్రంలోకి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు ముఖ్య అతిథులకు పార్టీ శ్రేణులు గజ మాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంనకు పూర్వవైభవం తీసుకొచ్చే దిశగా కొత్తగా నియమితు లైన అధ్యక్షులు,డైరెక్టర్లు తమవంతు బాధ్యతగా పాటు పడాలన్నారు.గత వైసీపీ పాలనలో సింగల్ విండో సొసైటీలు అభివృద్ధికి ప్రభుత్వం ఎలాంటి సహాయ సహకారాలు అందించలేక పోయిందన్నారు.దింతో సింగల్ విండో సొసైటీలు అంటేనే రైతులు మరచి పోయే దుస్థితికి తీసుకొచ్చిన వియం తెల్సిందే నన్నారు.తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి కష్టపడిన మండల కన్వీనర్ ఎన్. గణేష్‌సేవలనుగుర్తించిన పార్టీ అధిష్టానం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సింగల్ విండో సొసైటీ అధ్యక్ష పదవి కట్టబెట్టింద న్నారు. పార్టీకోసం కష్టపడిన నాయకులకు పద వులు వస్తాయని ఆ విధంగానే మండల కన్వీ నర్లుగా పనిచేసిన వారికి సింగల్ విండో సొసైటీ అధ్యక్షులుగా నియమించిన విషయం తెల్సిందేన న్నారు.మడకశిర నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా అడుగులు వేస్తున్న విషయం తెల్సిందే నన్నారు. దీనిలో భాగంగానే సోలార్ ప్రాజెక్టు తీసుకు వచ్చామన్నారు. జాతీయ రహదారులు ,అంతర్గత రహదారులు, మిగతా నియోజకవర్గాల కంటే అత్యధిక నిధులు తీసుకొచ్చేందుకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలు అమలుకు సిఎం చంద్రబాబు,డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ ప్రత్యేక కృషి చేస్తున్న విషయం తెల్సిందే నన్నారు.ఇప్పటి ఒకే కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నను అందరికి తల్లికి వందనం డబ్బులు జమా చేయడం జరిగిందన్నారు.ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ పథకం నిధులు బ్యాంకు లో





జమా చేయడం, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించెందుకు చర్యలు చేపట్టినట్లు అయన వివరించారు. గత ఐదు సంవత్సరాలలో సహకార సంఘాల బ్యాంకులను నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో మంచి ఆలోచనలు అభివృద్ధి దిశగా పనిచేస్తున్న విషయం తెల్సిందేనన్నారు. రైతులకు అధికారులు సహకార సంఘం అధ్యక్షులు రైతులకు అందుబాటులో ఉంటూ సకాలంలో రుణాలు మంజూరు చేయాల్సిందిగాఅయన కోరారు. రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి సహకార సంఘాల బ్యాంకులు అభివృద్ధికి తమ వంతు బాధ్యతగా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వివిఎం పాండు రంగప్ప,టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కెవిఎన్ పల్లి సురేష్,మండల కన్వీనర్ ఇ.క్రిష్ణ మూర్తి,మాజీ జడ్పీటీసీ కె.నరసింహ మూర్తి,మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప,వాల్మీకి సంఘం నాయకుడు విరుపసముద్రం మంజునాథ్,బీసీ సెల్ నాయకుడు మారుతి ప్రసాద,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎస్.కె.చంద్రశేఖర్ గుప్తా,మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు బంగారు పాళ్యం తిప్పేస్వామి,టిడిపి క్లస్టర్ కన్వీనర్ అగ్రహారం నవీన్ కుమార్,కో కన్వీనర్ మంజు తారక్,ప్రధాన కార్యదర్శి నాగరాజు,మాజీ ఎంపీపీ మీనాక్షి రామిరెడ్డి,మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ ప్రతినిధులు, తదితరులు పార్టీ అనుబంధ కమిటీ సంఘాల నాయకులు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు, డీలర్లు, టిడిపి జనసేన బిజెపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా నందమూరి వసుంధరాదేవి జన్మదిన వేడుకలు



**చిలమత్తూరు, జులై 28, మనం న్యూస్ :** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరాదేవి జన్మదిన వేడుకలు. మండలంలోని టిడిపి శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించాయి. మండల కన్వీనర్ శ్రీనివాసుల ఆధ్వర్యంలో కొడికొండ చెక్ పోస్ట్ సమర్థనం దివ్యాంగుల ట్రస్ట్ నందు దివ్యాంగుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మరోవైపు కో ఆర్డినేటర్ రంగారెడ్డి ఆధ్వర్యంలో కొడికొండ చెక్ పోస్ట్ సమీపంలోని విశ్వశ్రీ విద్యా నికేతన్ పాఠశాలలో జన్మదిన వేడుకలు చేశారు. వసుంధరాదేవి సేవా కార్యక్రమాలను గుర్తు చేస్తూ టీడీపీనాయకులుప్రసంగించారు.ఈ కార్యక్రమాల్లో టిడిపి సీనియర్ నాయకులు అంజనప్ప, గౌరీ శంకర్,అంజినప్ప,లక్ష్మీనారాయణయాదవ్, బయ పరెడ్డి,శ్రీదేవి,విశ్వనాథరెడ్డి, చెన్నమ్మ, బయపరెడ్డి, వేమనారాయణ,నాగార్జున, మంజు నాథ్, చంద్రమోహన్, లక్ష్మీదేవమ్మ, రామాంజనేయులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# హిందూపురం రైల్వే స్టేషన్‌లో అదనపు టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేయాలి

**హిందూపురం జులై 28 (మనం న్యూస్):** స్థానిక రైల్వే స్టేషన్ నందు ఉదయం బెంగళూరు ప్యాసింజర్ మరియు గుంతకల్లు ప్యాసింజర్ రైళ్లు రెండు ఒ ఉదయం 6:30 గంటల ఒకే సమయానికి బయలుదేరుతున్నాయని ఆ రైళ్లకు విపరీతంగా జన సందడి ఉండడంతో అదనపు టికెట్ కౌంటర్లను రైల్వే స్టేషన్ నందు ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ హిందూపురం కార్యదర్శిగా కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ రైల్వే అధికా రులును డిమాండ్ చేశారు.హిందూపురం నుండి ఎక్కువ మంది బెంగళూరుకు ఉద్యోగాల రిత్యా రోజు ప్రయాణం కొనసాగిస్తున్నారని, అనంత పురంకు ఉద్యోగస్తులు, విద్యార్థులు, ప్రజలు చాలామంది రోజు ప్రయాణిస్తున్నారని, ప్రయాణికుల రద్దీని



దృష్టిలో ఉంచుకొని అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసి, ప్యాసింజర్ రైళ్లకు అదనపు భోగిలను ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ హిందూపురం కార్యదర్శిగా కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. ఆయనతో పాటు సిపిఐ సహాయ కార్యదర్శులు మారుతి రెడ్డి, ఇస్మాయిల్, సీనియర్ నాయకుడు డి.బాబు, కార్యవర్గ సభ్యులు చౌలురు సి.ఎ.రవికుమార్,సమివుల్లా,కమల్ భాష, జబివుల్లా, చలపతి, నరసింహమూర్తి, సురేష్, ముత్యాలప్ప, చాంద్ బాషా, శ్రీనివాసులు, నౌషాద్, సబిరా, ముంతాజ్, మబ్జాన్, అనుషా, ఇమ్రాన్, తదితరులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# తమ్మడేహళ్లి శ్రీ కన్నేరమ్మ(గంగమ్మ) దేవతకు విశేష ప్రత్యేక పూజలు



**అమరాపురం,జులై 28,మనంన్యూస్:** అమరాపురం మండలం,పంచాయతీ కేంద్రమైన తమ్మడేహళ్ళి గ్రామ చెరువు కట్ట ముందు వెలసిన శ్రీ కన్నేరమ్మ (గంగమ్మ)దేవతకు శ్రావణమాసం తొలి సోమవారం సందర్భంగా విశేష ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం గ్రామంలోని శ్రీ ఆంజ నేయ,శ్రీ మైలారలింగేశ్వర,శ్రీ బొమ్మలింగేశ్వర,శ్రీ సెట్టిగిరియప్ప స్వాముల వారి ఉత్సవ మూర్తులను పల్లకిలో కూర్చుండబెట్టి మేళా తాళాలతో, ఉరుములతో ఊరేగింపుగా చెరువు కట్టపై దేవుళ్ళను పట్టం కూర్చుండబెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిదంగా శ్రీ కన్నే రమ్మకు కన్నె పిల్లలు, మహిళలుగంగమ్మకుప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదం నకు పూజలు చేసి,మహామంగళహారతి,తీర్థప్రసాదంవినియోగించారు.భక్తులకుఅన్న సంత ర్పణ చేపట్టారు.రాత్రికి పట్టం కూర్చుండ బెట్టిన దేవుళ్లను తిరిగి యథా విధిగా చేరుకట్టపైనుంచిఉరుమలతోఊరేగింపుగాగ్రామంలోని ఆయా దేవాలయాలలో దేవుళ్ళఉత్సవమూర్తులను చేర్పించారు.ఈ కార్యక్రమంలో తమ్మడేహళ్ళి గ్రామ ప్రజలు,భక్తులే కాక చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# వికసించిన బ్రహ్మ కమలాలు



**హిందుపురం జులై 28 (మనంన్యూస్) :** స్థానిక పట్టణం 10వ వార్డులో నివాసం ఉంటు న్న మటన్ బాలు నాయక్, లీలాబాయి ఇంట్లో గల బ్రహ్మక మలం మొక్కకు ఆదివారం 10 పూలు విరిశాయి. ఎంతో ఆకర్శినీయంగా ఉన్న పూలను చూడటానికి చుట్టుప్రక్కల నివాసులు ఆసక్తిగా విచ్చేసి తిలకించారు. ఇక మునిసిపల్ పరిధిలోని ముదిరెడ్డిపల్లి శివ బాలయోగి నగర్ చెందిన పార్థసారథి ఇంటిలో బ్రహ్మ కమలాలు 54 వికసించాయి. శ్రావణమాసంలో అరుదైన పువ్వులుపూయడంతోఅదృష్టంగాఅనుకుంటున్నామనిఇంటి కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని ఏజిపి భాస్కర్ రెడ్డి నివాసంలో కూడా బ్రహ్మ కమలాలు వికసించాయి. దీంతో కుటుంబ సభ్యులు పుష్పాలకు పూజలు నిర్వహించారు. ఈ అరుదైన పుష్పా లను చూడటానికి పలువురు ఆసక్తి కనబరిచారు. ప్రతి ఏటా తమ ఇంటివద్ద బ్రహ్మ కమలం పుష్పాలు వికసిస్తు ఉంటాయని ఏజిపి భాస్కర్ రెడ్డి తెలిపారు.

# రెండో రోజు కొనసాగిన 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ'

**అనంతపురం, జూలై 28 మనంన్యూస్ :** నగరంలోని 31వ డివిజన్‌లో రెండవ రోజు సోమవారం 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' కార్యక్రమం వైసీపీ యువజన విభాగం నగర కార్యదర్శి పెంచలపాటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, మహ్మద్ రియాజ్, డివిజన్ కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, మనోజ్ కుమార్, డీజే సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు.. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, గత వైసీపీ ప్రభుత్వంలో అమల్కైన సంక్షేమ పథకాలను రద్దు చేయడం వల్ల ఆయా కుటుంబాలు ఎంత నష్టపోయింది క్యూ ఆర్ కోడ్ ద్వారా వివరించారు. రాష్ట్రంలో ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాల అవకాశాలు లేక రోడ్డుపై పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి ఇస్తామని, ఉద్యోగాలు కల్పిస్తామని భరోసానిచ్చి నేడు మాట తప్పారన్నారు. హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.



# ఘనంగా బసవేశ్వర దేవాలయంలో నాగుల చవితి పూజలు

పాల్గొన్న జడ్పిటిసి ఉమేష్



**అగళి,జూలై 28 మనంన్యూస్:** మండల పరిధిలోని జంగమరపల్లి బసవేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ సోమవారం నాగుల చవితి పండుగ పర్వదినం సంధర్భంగా శ్రీ బసవేశ్వర స్వామి వారికి సర్పసూక్త పాలాభిషేకం పంచామృత అభిషేకం నిర్వహించారు.అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూల అలంకరణ తమలపాకుల అలంకరణ చేశి మహా నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో జడ్పిటిసి తోపాటు మండల నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు సామూహిక అర్చనలు చేయించి మహామంగళహారతి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.నాగుల చవితి రోజు పవిత్రంగా ఉపవాస దీక్షలతో భక్తిశ్రద్ధలతో మహిళలు జీవితభాగస్వామి,పిల్లల శ్రేయస్సు కోసం కుటుంబ సంక్షేమం శ్రేయస్సు సంపదకోసం ప్రజలు బసవేశ్వర స్వామి వారిని ఆశీర్వాదం కోరుతూ ప్రార్ధనలు చేస్తారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఉమేష్ తో పాటు మండల నాయకులు కమ్మరి శివన్న,డాక్టర్ కృష్ణప్ప,రాజగోపాల్, తదితర నాయకులు, జంగమరపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంజిఎం క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన జట్లకు ట్రోఫీల బహూకరణ




**హిందూపురం జులై 28 మనంన్యూస్ :** హిందూపురం పట్టణం ఎంజిఎం క్రీడా మైదానంలో ఎం.హెచ్ జబిఉల్లా ఆధ్వర్యంలో ఈ నెల 25 నుండి సోమవారం వరకూ 4 రోజుల పాటు జరిగిన కార్యక్రమంలో మొత్తము 13 జట్లు పాల్గొన్నాయి. అందులో ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ రహమత్ పురం జట్టు విజయం సాధించినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జెవి. అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ టీమ్ 8 ఓవర్లతో 103/3 పరుగులు, మక్కా హాంటర్స్ టీమ్ 57/7 పరుగులు తీసినారు. అందులో ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ రహమత్ పురం టీమ్ విన్నర్ గా నిలిచారు. గెలిచిన విన్నర్ ఎమ్.ఐ.ఎమ్ లెవెన్స్ రహమత్ పురం టీమ్ కు రూ.20000 లు నగదు బహుమతి, రన్నర్ గా మక్కా హాంటర్స్ రహమత్ పురం టీమ్ కు రూ.10000 లు నగదు బహుమతి మరియు ట్రోఫీలను అందజేసారు. క్రికెట్ ఆడటంలో గెలుపు ఓటమీ లు సాధారణమైన విషయమని, క్రికెట్ గేమ్ క్రీడా స్ఫూర్తి తో ఆడాలని ఇరువురి జట్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు డైమండ్ బాబా, ఫాజిల్, జబి, హనీఫ్, సాదిక్, ఆన్సర్, తలహా సమాజ సేవకుడు ఉమర్ ఫరూక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**నల్లచెరువు జులై 28 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో మంగళవారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు కరే రవిశంకర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి ఇషి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ వైద్య శిబిరానికి కంటి వైద్య నిపుణులు డాక్టర్ సునీల్ కుమార్ హాజరవుతారన్నారు. ఎన్టీఆర్ విద్య సేవ,ఈ.హెచ్.ఎస్ ప్రభుత్వ ఉద్యోగులకు, వర్కింగ్ జర్నలిస్టులకు ఈ స్కీం అందుబాటులో ఉంటుందని తెలిపారు.కంటి వైద్య శిబిరానికి వచ్చేవారు తమ వెంట ఆధార్ కార్డు,హెల్త్ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.మండల ప్రజలు,పరిసర ప్రాంతాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తమ్మడేపల్లిలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

■ కూటమి పాలన మోసాలను ప్రజలకు వివరిద్దాం ■ వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఆర్గనైజర్ వజ్రభాస్కర్ రెడ్డి



**అమరాపురం,జులై 28,మనంన్యూస్:** ఎన్నికల హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా తుంగలో తొక్కేసిందని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ఆర్గనైజర్ వజ్ర భాస్కర్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వై ఎస్ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు వైసీపీ ఆధ్వర్యంలో నిరకహిస్తున్న బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా అమరాపురం మండలం తమ్మడేపల్లి గ్రామ పంచాయతీ గ్రామాల్లో సోమవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు వజ్ర భాస్కర్ రెడ్డి,మధుమాలతి రెడ్డి,హాలుకురు కాంతా రాజు,స్థానిక సర్పంచ్ గిరిజమ్మ సదానంద్ గౌడ్,ఎంపీపీ ఈరన్న,వైస్ ఎంపీపీ లలితమ్మ రంజిత్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వజ్ర భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఆచరణలో సాధ్యం కాని హామీలు గుప్పిం చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రభుత్వ పాలనను గాలికి వదిలేసి సిఎం,మంత్రి తండ్రి కొడుకులు ఆంధ్రప్రదేశ్ లో రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ ప్రతిపక్ష పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు పై,వైసీపీ ముఖ్య నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజలను గందరగోళంలోకి నెట్టేసారని అయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తుండటం చూసి చంద్రబాబు కు నిద్ర పట్టం లేదన్నారు.అందుకే ఎలాగైనా చేసి వైసీపీ శ్రేణులపై తప్పుడు కేసులు పెట్టి బాబు షూరిటీ మోసం గ్యారంటి కార్యక్రమాలను అడ్డుకోవాలని చంద్రబాబు చూస్తున్నారని అయన మండి పడ్డారు.వారు వైసీపీ శ్రేణులకు ఎన్ని ఇబ్బందులు పవట్టినను జగనన్న సైనికులు భయపడే ప్రసక్తే లేదని వజ్ర భాస్కర్ రెడ్డి తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గగన తన్విర్ గౌడ,మండల కన్వీనర్ త్రిలోక్,బీసీ సెల్ అధ్యక్షుడు శివకుమార్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న,ఎంపీటీసీ నారాయణ గౌడ,తదితరులు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# హిందూపురం ఎస్బిఐ ఇండిస్ట్రియల్ ఎస్టేట్ బ్యాంక్లో భారీ చోరీ

**హిందూపురం జులై 28 (మనం న్యూస్) :** స్థానిక మండల పరిధిలోని తూమకుంట చెక్ పోస్ట్ లోని ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న స్టేట్ బ్యాంక్లో ఆదివారం అర్ధరాత్రి బారీ చోరీ జరిగింది. సోమ వారం ఉదయం విషయం తెలుసుకున్న బ్యాంకు అధికారులు పోలీసులకు, ఉన్నతా దికారులకు సమాచారం అందించారు. క్లూస్ టీమ్ రంగంలోకి దించారు. ప్రాథమికంగా భారీ మొత్తంలో నగదు, బంగారం మాయం అయినట్లు గుర్తించారు. బ్యాంకు వెనుక వైపు నుంచి కిటికీ గ్రిల్ గ్యాస్ కట్టర్ తో కట్ చేసి లోపలికి చొరబడి దుండుగులు ఈ ఉదంతానికి పాల్పడినట్లు పోలీసులు తేల్చారు.ఎంత మొత్తం చోరీకి గురైందన్న



విషయాన్ని క్లూటీమ్స్ దర్యాప్తు అనంతరం వివరాలు వెల్లడించనున్నామని డిఎస్పీ కెవి మహేష్, టూ టౌన్ సీఐ అబ్దుల్ కరీం, రూరల్ అప్గ్రేడ్ ఎస్సై ముని ప్రతాప్, వన్టౌన్ ఎస్ఐ శ్రీధర్, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేస్తున్నామని తొందరలోనే దొంగలను పట్టుకుం టామని తెలిపారు. దాదాపుగా రూ.40 నుండి 50 లక్షల వరకు నగదు చోరికి గురైందని భావిస్తు న్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇక బాంగారం ఎంత చోరీకి గురైందనేది బ్యాంక్ అధికారుల నివేదిక ప్రకారం వెల్లడిస్తామని అన్నారు. గ్రిల్ కిటికీకట్‌చేసిన తర్వాత లోపలకి ఒక అగంతకుడు వెల్లి ఈ దురాగతానికి పాల్పడి ఉంటాడని ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు డిఎస్పీ మహేష్ తెలిపారు. ఇంకా ఎంత మంది చోరిలో భాగస్వా మ్యం అయి ఉంటారనే విషయాల పట్ల దర్యాప్తు చేస్తున్నామని తొందరలోనే దొంగలను పట్టుకుం టామనిడిఎస్పీమహేష్ విలేకరులతో వెల్లడించారు.

కరెంట్ లైన్‌కు సంబంధించిన కేబుల్ ఖర్చు మీరు భరిస్తే..

# మేము లైను లాగి వీధి లైట్లు వెలగేలా చేస్తాం



**హిందూపురం జులై 28 (మనంన్యూస్) :** హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో కొట్నూర్ గ్రామం నందు గత నెల రోజుల నుండి స్ట్రీట్ లైట్లు వెలగడం లేదు, ఈ సమస్యను మున్సిపల్ అధికారులకు దృష్టికి తీసుకువెళ్తే ఈ సమస్యకు సంబంధించి కరెంటు డిపార్ట్మెంట్ వారు స్తంభాలకు లైను లాగల్సి ఉంది. వారు లైన్ లాగిన తర్వాత మేము లైట్ల వెలిగిస్తామని ఈ సమస్య మా పరిధిలో లేదని మున్సిపల్ లైటింగ్ డిపార్ట్మెంట్ ఏడి జనార్దన్ తెలియజేసినారు.ఈ సమస్యను కరెంటు ఏఈకి ఏడి నాగన్న, డిఈకి మరియు పుట్టపర్తి ఎస్సి కి, కొట్నూర్ గ్రామంలో బిసి కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పై అధికారుల దృష్టికి గత పది రోజుల నుండి సమాచారం తీసుకువెళ్లిన హిందూపురం డి ఆఫీస్‌కి వెళ్లి నేరుగా కంప్లైంట్ చేసినప్పటికీ ఏ ఒక్కరు స్పందిం చడం లేదు ఏఈ ఇన్ డైరెక్ట్ గా మాట్లాడుతూ లైన్ కు సంబంధించి కేబుల్ ఖర్చు మీరు భరిస్తే మేము లైను లాగుతాము లేదంటే ఇది ఎన్నీ రోజులైనా అలాగే ఉంటాది అనే పద్ధతుల్లో ఆఫీసుకు వెళ్లి నేరుగా కలిస్తే ఏఈ ఈ రకంగా మాట్లాడడం జరిగింది కరెంట్ చార్జీలు రోజు రోజుకు పెద్ద ఎత్తున తిరుగుతున్న కరెంట్ చార్జీలు నెల నెల తప్పకుండా చార్జీలు చెల్లించి నప్పటికీ ఒకవేళ పేదలు ఆర్థిక సమస్యలతో ఒక నెల బిల్లు కట్టడం ఆలస్యం అయితేవెంటనే కనెక్షన్‌కట్ చేయడం 100 ఫైన్ కట్టించుకోవడం బెది రింపులకు పాల్పడడం ఇలా అనేక రకాలుగా ఇబ్బందులు గురిచేస్తున్న కరెంట్ డిపార్ట్మెంట్ అధికారులు గత పది రోజుల నుండి స్ట్రీట్ లైట్లు వెలగడం లేదు మేము చీకట్లో ఉన్నాము రాత్రి పూట పాములు తేళ్లు విషపురుగులు తిరుగుతూ ఉంటాయి మా ప్రాంతంలో ఎక్కువమంది చిన్న పిల్లలు ఉన్నారు అలాగే పదుల సంఖ్యలు ఈ రోడ్డు మార్గాన రైతులు పొలాల్లోకి వెళుతుంటారు అని ఎంత విన్నవించినప్పటికి అధికారులుఏ ఒక్కరు కూడా స్పందించడం లేదు ఇప్పటికైనా ప్రజలకు జవాబుదారంగా వ్యవహరించాలని నిర్లక్ష్యంగా ఉన్న కరెంట్ అధికారుల పైన చర్యలు తీసు కోవాలని కొట్నూర్ గ్రామస్తులు కోరుతున్నారు.



## అమరాపురం తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**అమరాపురం,జులై 28,మనంన్యూస్:** అమరాపురం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు ప్రశాంతంగా కూర్చున్నారు.సోమవారం అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు,డైరెక్టర్ ల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు అమరాపురం విచ్చేసిన అయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీ నరసింహంతో ప్రత్యేకంగా కాసేపు ముచ్చటించారు. మండలంలో నెలకున్న పరిస్థితులపై ఆరా తీశారు.మారుమూల ప్రాంతమైన, కర్నాటక సరిహద్దులో ఉన్న అమరాపురం ప్రజలకు నాణ్యమైనన రెవెన్యూ సేవలు అందించాలని,తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తహసీల్దార్ కు ఎమ్మెల్యే రాజు భరోసా నిచ్చారు.తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేకంగా రహసీల్దార్ తో ఒక్కరే సమావేశం కావడం విశేషం.

## మడకశిర ఆర్టీసీ డిపోలో డ్రైవర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

– డిపో మేనేజర్ రంగబాష్యం



**మడకశిర,జులై 28,మనంన్యూస్:** ఏపీఎస్ఆర్టీసీ మడకశిర డిపోలో డ్రైవర్లుగా పనిచేసేందుకు ఆన్ కాల్ డ్రైవర్లుగా విధులు నిర్వహించేందుకు ఆసక్తిగల డ్రైవర్ల నుంచి దరఖాస్తులు సహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ రంగ బాష్యం తెలిపారు.సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ హెవీ లైసెన్స్ కలిగి,కనీసం 18నెలలు అనుభవంఉండి,ఆర్టీఓ కార్యాలయంలో క్లియరెన్స్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ కలిగి ఉండి 25నుంచి 45 సంవత్సరాలు లోపల వయసు ఉన్న అభ్యర్థులు అర్హులన్నారు.కావున పై తెలిపిన అర్హతలు ఉన్న సదరు అభ్యర్థులు ఇదే నెల 30వ తేది లోపల మడకశిర డిపో మేనేజర్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా అయన తెలిపారు.ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్దిపొందాల్సిందిగా డిఎం రంగబాష్యం కోరారు

## నిరుపేదలను గుర్తించి వారి కుటుంబాలకు బంగారు భవిష్యత్తు అందించడమే పి ఫోర్ లక్ష్యం

**పుట్టపర్తి జూలై 28 మనంన్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద క్నుంబంలాను గుర్తించి వారిని బంగారు కుటుంబాలుగా మార్చడమే పి ఫోర్ లక్ష్యమని ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి తెలిపారు . పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో సర్పంచ్ మంగ్లీ బాయ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు ఈ గ్రామ సభలో ఎంపీపీ రమణారెడ్డి , ఎంఈఓ , సింగల్ విండో అధ్యక్షులు విజయకుమార్ మాజీ జెడ్పిటిసి శ్రీరామ నాయక్, పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గుర్తింపు, తదితర అంశాల పైన ఎంపీడీవో వివరించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి శ్రీ రామ్ నాయక్ 12 కుటుంబాలను దత్తకు తీసుకొని వారిని బంగారు కుటుంబాలుగా చేయాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. పలువురు సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పేడపల్లి సుబ్బరాయుడు పల్లి, బత్తలపల్లి, తాండవాసులు పాల్గొన్నారు.




## ఘనంగా టింబక్టు కలెక్టివ్, ఆదిశక్తి సొసైటీ మహాసభ





**చెన్నేకొత్తపల్లి జూలై 28 మనంన్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాలో టింబక్టు కలెక్టివ్ స్వచ్ఛంద సంస్థ పనిచేస్తున్న ప్రాంతాలలో సుస్థిర వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, పిల్లలు మరియు వికలాంగుల యువత హక్కుల పరిరక్షణ, కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో సహకార స్ఫూర్తితో విజయవంతంగా నిర్వహిస్తుంది. సోమవారం మండల కేంద్రము టింబక్టు కలెక్టివ్ ఆదిశక్తి సొసైటీ 28వ వార్షికోత్సవ మహాసభ నిర్వహించారు. టింబక్టు కలెక్టివ్ సంస్థ వ్యవస్థాపకులు బబ్లు గంగోలి, మేరీ వట మట్టం ముఖ్య అతిథులుగా ఇచ్చేశారు. ఈ మహాసభకు అధ్యక్షులు అస్వర్తమ్మ, కవిత ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదిశక్తి మహిళా సొసైటీ 8973 మంది మహిళ సభ్యులతో 20 కోట్ల రూపాయలు నికర విలువతో ఉంది. ఇందులో ముఖ్యంగా 2024-2025 సంవత్సరం ఆర్థిక నివేదిక లో పాలకవర్గం మార్పులు చేర్పులులను సొసైటీ సీఈవో సభ్యులకు నివేదించారు. బబ్లు గంగోలి మాట్లాడుతూ.. మహిళలు సమాజంలో ఆర్థిక, రాజకీయ ,నాయకత్వ రంగాలలో ముందు ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే టింబక్టు కలెక్టివ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య మాట్లాడుతూ ఆదిశక్తి సొసైటీ ఈ ప్రాంతంలో మహిళలు ఎదుగుదలకు పరిపాలన నిర్వహణ ఆర్థిక క్రమశిక్షణ వలన ఈ ప్రాంతం మహిళలు అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆదిశక్తి సొసైటీ సిబ్బంది మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రభుత్వ హాస్టళ్లకు పెండిరగ్లో ఉన్న మెస్ బిల్లులు, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి

- శిథిలావస్థలో చేరిన హాస్టల్ మరమ్మతుల కోసం నిధులు కేటాయించాలి
- ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ల పోస్టు భర్తీ చేయాలిద
- ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి
- కేజీబీవీ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్స్ పోస్టులు భర్తీ చేయాలి
- హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి
- ప్రభుత్వ హాస్టల్లో జిల్లా విద్యాశాఖ అధికారులు వారంలో ఒకరోజు బస చేయాలి



**అనంతపురం, జుల్కె 28 మనంన్యూస్ :** వైఎస్ఆర్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల సందర్శన కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దిరెడ్డి నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్రంలో చాలా హాస్టల్లో ఈరోజో.. రేపో.. కూలి పోవడానికి సిద్ధంగా ఉన్నాయని, వాటికి నిధులు కేటాయించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. చాలా హాస్టల్లో విద్యార్థులకు సరిపడ గదులు లేక ఒక్కొక్క రూమ్లో 20, 30 మంది విద్యార్థులు ఉంటున్న పరిస్థితి ఈ జిల్లాలో నెలకొందన్నారు. ధరలేమో ప్రస్తుతం ఆకాశాన్ని అంటుతున్నాయి కానీ, విద్యార్థులకు ఇస్తున్న కాస్ఫోటిక్ ఛార్జీలు మాత్రం పెంచడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెనూ ఏమో పెంచింది కానీ వాళ్లకు ఇస్తున్న మెస్ ఛార్జీలు పాత పద్ధతుల్లోనే ఇస్తే విద్యార్థులకు హాస్టల్ వార్డెన్లు నాణ్యమైన ఆహారాన్ని అందించలేరని పేర్కొన్నారు. పెండిరగ్లో ఉన్న మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారులు వారంలో ఒకరోజు ప్రభుత్వ హాస్టల్లో సందర్శన చేసి బస చేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ వార్డెన్లు ప్రతి హాస్టల్లో స్థానికంగా ఉండాలని పేర్కొన్నారు. అమ్మాయిల హాస్టల్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ గురుకుల మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న టీచర్ వంట మనిషి అటెండర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల సందర్శన కార్యక్రమం ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు..ప్రభుత్వ హాస్టల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వైయస్సార్ ఎస్యు ఆధ్వర్యంలో విద్యార్థులని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సుల్తాన్ ఆదం, నగర అధ్యక్షుడు కైలాష్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహులు, ఎస్సీ సెల్ నగర మహిళా అధ్యక్షురాలు సాకే చంద్రకళ, తిప్పలూరి సుధీర్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి నిశాంత్ రెడ్డి, నవీన్, మన్ప్రీత్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్యాలయంలో అందుబాటులో అధునాతన సాంకేతికత గల ఫాగింగ్ మిషన్లు - స్ప్రేయర్లు

**హిందూపురం జులై 28 (మనం న్యూస్) :** స్థానిక శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు సోమవారం హిందూపురం పురపాలక కార్యాలయానికి అధునాతన సాంకేతికత గల 15 స్ప్రేయర్లు మరియు రెండు ఫాగింగ్ మిషన్లను మున్సిపాలిటీకి రావడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మరియు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఫాగింగ్ మిషన్లను పరిశీలించి అవి ఏ విధంగా పనిచేస్తాయో వాటి పనితీరు ఎలా ఉంటుందో అని అక్కడే వాటి పనితీరును పరీక్షించారు. ఇంతకుముందు ఉన్న ఫాగింగ్ మిషన్ల కంటే ఇప్పుడు వచ్చిన వాటితో ఫాగింగ్ చేయడానికి చాలా అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. నాలుగు డివిజన్ లలో ఫాగింగ్ మిషన్ ఉపయోగించి దోమల బెడద లేకుండా చేస్తామని,అదేవిధంగాస్ప్రేయర్లద్వారాస్ప్రే చేయడం వల్ల కాలువలలో ఉన్న దోమల లార్వాదశలోనే ఉత్పత్తికాకుండాచేయవచ్చునితెలియజేశారు. ఇంక నూ15స్ప్రేయర్లు, 2 ఫాగింగ్ మిషన్లు పది రోజుల్లో వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ. శంకర్, శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, మేస్త్రీలు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



# 'హైదరాబాద్ స్కూల్'లో అత్యుత్తమ బోధన




- విద్యతోపాటు సామాజిక, రాజకీయ, క్రీడా, సాంస్కృతిక, సామాజిక, అధునాతన ఏఐ, డ్రోన్ల వినియోగం తదితర అంశాలపై అవగాహన
- ఘనంగా ఎలక్షన్ డే
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు
- ప్రయోగాత్మకంగా వివరించిన హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు

**అనంతపురం జులై 28 మనంన్యూస్ :** అనంతపురం నగరానికి అత్యంత సమీపంలో గార్లదిన్నె పట్టణానికి సమీపంలో లోలూరు క్రాస్ వద్ద టయోటా షోరూంకి ఎదురుగా ఉన్న 'హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్' నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తోంది. హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు అత్యుత్తమ బోధనతో విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దుతున్నారు. విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధికి పునాది వేయడానికి, విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరచడానికి విద్య, క్రీడా, సాంస్కృతిక, సామాజిక, ఆధునిక ఏ.ఐ, డ్రోన్ల వినియోగం తదితర రంగాలపై అవగాహన కల్పిస్తున్నారు. సమతుల్య అభివృద్ధిని సాధిస్తూ పిల్లల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. విద్యను ఆనందదాయకంగా మార్చడమే తమ లక్ష్యం అని హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ జీ.ఎం రామసుబ్బారెడ్డి, సీ.ఈ.ఓ ప్రతాపరెడ్డి, ఏ.జీ.ఎం. శంకరనారాయణ, ప్రిన్సిపాల్ ఈశ్వర్ తెలిపారు. ప్రతి విద్యార్థి నేర్చుకునే శైలి, అవగాహన, సామర్థ్యానికి అనుగుణంగా నూతన విద్యా విధానం ద్వారా సాంకేతిక విద్యను ఆసక్తికరంగా మారుస్తూ వారిలో ఆలోచన శక్తిని పెంపొందించే విధంగా బోధన విధానాన్ని రూపొందించినట్లు సీ.ఈ.ఓ ప్రతాపరెడ్డి తెలిపారు. పాఠశాల విద్యకు తోడుగా నిర్వహించే సహ పాఠ్య కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లోని పాఠశాల జీవితాన్ని ఉత్తేజ భరితంగా మార్చి వారి ప్రతిభను వెలికి తీసే క్రీడా, యోగ, ధ్యానం, డిబేట్స్, క్విజ్, కవిత, డ్రాయింగ్, వ్యాస రచనలు, పెయింటింగ్, నృత్యాలు, గేయాలు వంటి పోటీలతో జీవితాన్ని అర్థం చేసుకుని సహ పాఠ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జి.ఎం సుబ్బారెడ్డి వివరించారు.ప్రతివిద్యార్థికి నాయకత్వ లక్షణాలను నేర్చుకుని, విలువైన అవకాశం కల్పిస్తూ ఓటు హక్కు- ఒక గొప్ప బాధ్యత అనే కాన్సెప్ట్‌తో హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్తులకు ఎన్నికలు నిర్వహించారు. ఈ ప్రక్రియ ద్వారా విద్యార్థులు ప్రజాస్వామ్యాన్ని అర్థం చేసుకొని పౌర బాధ్యతను కలిగి, పాఠశాల అభివృద్ధికి కట్టుబడి భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు వేసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఏ.జీ.ఎం శంకరనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో జీ.ఎం రామసుబ్బారెడ్డి, సీ.ఈ.ఓ ప్రతాపరెడ్డి, ఏ.జీ.ఎం శంకరనారాయణ, ప్రిన్సిపాల్ ఈశ్వర్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందం తోపాటు విద్యార్థులు పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు.



## మేము మీ సమస్య విన్నాం..

# పరిష్కారం చూపిస్తాం..

- మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్
- నాలుగు వార్డులలో గ్రీవెన్స్.. పెద్ద ఎత్తున వచ్చిన అర్జీలు
- వికలాంగుల వద్దకు వెళ్లి అర్జీలు స్వీకరించిన శ్రీరామ్
- కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు త్వరలోనే వస్తాయి.. ఆందోళన వద్దు





**ధర్మవరం జులై 28 మనంన్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి తాము కృషి చేస్తామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో సోమవారం మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. 37వ వార్డులోని మారుతీనగర్ పార్క్, 38వ వార్డు కొత్తపేట రైల్వే స్కూల్, 39వ వార్డు రాంనగర్ సచివాలయం, 40వ వార్డు తారకరామాపురం డిగ్రీ కళాశాల వద్ద గ్రీవెన్స్ నిర్వహించారు. 39వ వార్డు మినహా మిగిలిన మూడు చోట్ల పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ, మున్సిపల్, సచివాలయం సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వికలాంగులు తమ సమస్య చెప్పుకునేందుకు రాగా.. శ్రీరామ్ స్వయంగా వారి వద్దకు వెళ్లి అర్జీలు తీసుకున్నారు. వారి సమస్య ఏంటన్నది తెలుసుకుని.. దీనిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా ఇళ్లు, ఇళ్ల పట్టాలు, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ సమస్యలు, సంక్షేమ పథకాలు సాంకేతిక కారణాలతో అందని అర్జీలు ఎక్కువగా వచ్చాయి. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని.. అందులో సాధ్యమైనవి వీలైనంత త్వరగా పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రతి సచివాలయం పరిధిలో అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని.. అయితే ఇందులో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలు కూడా ఉన్నాయ న్నారు. వీటిని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సాంకేతిక కారణాలతో పథకాలు అందని వాటికి పరిష్కారం చూపుతున్నామన్నారు. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు కావాలని చాలా మంది అడుగుతు న్నారని.. ఇప్పటికే వీటికి సంబంధించిన కసరత్తు కూడా పూర్తయిందన్నారు. త్వరలోనే వారికి పింఛన్లు, రేషన్ కార్డులు వస్తాయన్నారు. వీటికి అనుబంధంగా ఉన్న పథకాలు కూడా వస్తా యన్నారు. మరోవైపు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు వస్తాయన్నారు. ఇళ్ల నిర్మాణం కూడా జరుగుతుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.

## అమరాపురం తహసీల్దార్ కార్యాలయంనకు కంప్యూటర్ సిస్టమ్ బహుకరణ

– దాతలను అభినందించిన తహసీల్దార్ లక్ష్మీనరసింహం



**అమరాపురం,జులై 28,మనంన్యూస్:** అమరాపురం తహసీల్దార్ కార్యాలయంనకు తమ్మడేపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీదేవి భర్త టిసి హనుమప్ప, మాజీ తహసీల్దార్, హనుమక్కభర్త దొడ్డహనుమప్పఇద్దరు దాతలు తమ వంతు బాధ్యతగా కంప్యూటర్ సిస్టమ్ ను బహుకరించారు.ప్రస్తుతం కార్యాలయంలో ఉన్న కంప్యూటర్ పనిచేయక పోవడంతో ఇదే విషయాన్ని తహసీల్దార్ తమ్మడేపల్లి గ్రామ నివాసి అయిన వారు ప్రస్తుతం బెంగళూరులో నివాసం ఉంటున్నారు.తహసీల్దార్ మాటకు విలువనిచ్చిన వారు సోమవారం ఎచ్.పి.కంపెనీకి చెందిన కంప్యూటర్ సిస్టమ్ ను బహుకరించారు.దింతో దాతలను తహసీల్దార్ లక్ష్మీ నరసింహం అభినందిస్తూ కృత్ణతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో మండలరెవెన్యూఇన్స్పెక్టర్‌విన్సెంట్‌పాల్,మండల సర్వేయర్ పుట్టారాజు, సీనియర్‌అసిస్టెంట్‌రజితకుమారి,దొడ్డహనుమప్ప కుమారుడు ఉపాధ్యాయులు తమ్మడేపల్లి ప్రకాష్, తదితరులు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలకు ఎంపికైన ధర్మవరం క్రీడాకారుడు



**ధర్మవరం జులై 28 మనం న్యూస్ :** హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 28 నుండి ఆగష్టు 8వ తేదీ వరకు చెన్నైలో జరుగుతున్న 15వ జాతీయస్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలలో పాల్గొనబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా ధర్మవరంకు చెందిన యస్. ఫజులుద్దీన్ ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారున్ని రాష్ట్ర హాకీ అసోషియేషన్ ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శిబి. సూర్యప్రకాష్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బీ.వీ.శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్, ఉపాధ్యక్షులు ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర, కోశాధికారి అంజన్న,సంయుక్త కార్యదర్శి అరవింద్ గౌడ్, చందు, సత్య సాయి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ హాకీ కోచ్ హస్సేన్, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్ , అమునుద్దీన్,కిరణ్ లు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేసారు.

## హిందూపురం ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌లో కుక్కల బెడద

**హిందూపురం జులై 28 (మనంన్యూస్) :** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌లో కుక్కల బెడదతో భయభ్రాంతులకు గురవుతున్న ప్రయాణికులు, ప్రజలు, విద్యార్థులు. హిందూపురం పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌లో కుక్కల బెడదతో ప్రయాణికులు, విద్యాలయాలకువేల్లేవిద్యార్థులుభయభ్రాంతులకుగురవుతున్నారంటూ ప్రయాణకులు, విద్యార్థులు వాపోతున్నారు, ఉదయం పాఠశాలలకు కళాశాలలకు వెల్లే విద్యార్థులుబస్టాండ్‌ఆవరణంలోబస్సులు ఎక్కాలన్నా దిగాలన్నా..భయం భయంగావెళ్లవలసినపరిస్థితి నెలకొందని నిత్యం ప్రయాణించే ప్రయాణికులు విద్యార్థులుచర్చించుకోవడంసోచనీయం,నిత్యంరద్దీగాఉండేబస్టాండ్‌ఆవరణంలో కుక్కలబెడదతోఅల్లాడిపోతున్నాం వెంటనే పట్టణపురపాలక సంఘుందీనిపై స్పందించితగినచర్యలుతీసుకోవాలనిప్రయాణికులువిద్యార్థులు వేడుకుంటున్నారు.

